TGTEL/26/A6780

# స్పందన

తెలుగు దినపత్రిక

సంపుటి :01 | సంచిక :30 | పేజీలు 8 | వెల : 3

ఆదివారం18 అక్టోబర్ 2026

విలేకరులు కావలెను

జర్నలిస్టులే యాజమాన్యంగా నడపబడుతూ ప్రజా గొంతుకై అనతికాలంలోనే ప్రభంజనం సృష్టిస్తున్న స్పందన దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.ఆసక్తి ఉన్న వార

ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించండి

9440657806,9440697806



## దుర్గాపూజ మండపంలో తొక్కిసలాట

### 17 మంది మృతి

### ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి

కోల్‌కతా, అక్టోబర్ 17 : పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో సామూహిక దుర్గాపూజలో అపశ్రుతి చోటుచేసుకుంది. మండపం వద్ద జనం ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో 17 మంది మృతి చెందినట్లు ముఖ్యమంత్రి సువేందు అధికారి వెల్లడించారు. ఘటనలో మరో 25 మంది గాయపడ్డారు. బాధితుల్లో ఎక్కువగా మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. నగరంలోని చోర్‌బగాన్ దుర్గాపూజ మండపం బయట వేచి ఉన్న జనం ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లారు. వర్షం కురుస్తున్న సమయంలో తోపులాట జరిగిందని, కొందరు రోడ్డుపై పడిపోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సీఎం సువేందు అధికారి ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ ఘటనపై మాజీ సీఎం మమతా బెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి

# మూడు దశల్లో భూముల రీ సర్వే

### భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- సర్వే కోసం మరో 400 రోవర్ల కొనుగోలు
- వచ్చేనెల చివరి నాటికి మొదటి దశ పూర్తి
- ఇప్పటికే సర్వే పూర్తయిన 285 గ్రామాల్లో అభ్యంతరాల స్వీకరణ
- పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూధార్ పట్టాల పంపిణీ
- సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించి.. ప్రతి కమతానికీ హద్దులు నిర్ణయించి యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్షసరెడ్డి అన్నారు. ఇప్పటికే 285 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు చేసినట్లు వెల్లడించారు.



హైదరాబాద్, అక్టోబర్ 17 : రాష్ట్రంలో అన్ని రకాల భూముల సమగ్ర రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేయనున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయించి, భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యమన్నారు. మొదటి దశలో భాగంగా ఇప్పటికే కొనసాగుతున్న సర్వేను వచ్చేనెలాఖరుకు పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు.

-మిగతా 2 లో..



## 315 మండలాల్లో కరువు

### తక్షణ సాయం అందించండి

### కేంద్ర మంత్రి శివరాజ్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి..

హైదరాబాద్, అక్టోబరు 17 : ఎల్‌నినో కారణంగా తెలంగాణలోని 315 మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శివరాజ్‌సింగ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణలో ఖేత్ బచావో కార్యక్రమాన్ని అక్టోబరు 22 నుంచి నవంబరు 30 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఎరువుల ధరలు, రాయితీలను హేతబద్ధీకరించాలని, ప్రధాన పంటలకు పరిమితి లేకుండా 100 శాతం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే వీబీజీరామ్‌జీ పథకం కింద నిధుల కేటాయింపును పెంచాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భూసేకరణ ప్రధాన సమస్యగా మారడంతో.. పంపిణీ కాలువను సాధ్యమైన చోట్ల

-మిగతా 2 లో..

## తెలంగాణపై భారీ కుట్ర

### గోదావరి-కావేరి లింకు ముసుగులో తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం

- గురువుకు రేవంత్ దాసోహం.. దన్నుగా కేంద్రం
- ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశ ఎజెండాగా జీసీ లింకు
- కృష్ణానదీ జలాల్లోనూ రాష్ట్రానికి తీరని అన్యాయం
- కాంగ్రెస్ నిర్వాకంతో మన ప్రాజెక్టులకు ముప్పు
- బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు



హైదరాబాద్, అక్టోబర్ 17 :గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట తెలంగాణపై భారీ కుట్ర జరుగుతోందని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు ఆరోపించారు. ఈ రెండు నదుల అనుసంధానాన్ని పోలవరం నుంచి చేపట్టాలని కోరుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబరు 7న లేఖ రాశారని, దాన్ని పరిగణనలోకి తీసుకొని నవంబరు 3న దిల్లీలో జాతీయ నీటి అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) సమావేశానికి ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. గోదావరి-కావేరి లింక్‌ను సమావేశ ఎజెండాలో చేర్చుతూ అన్ని రాష్ట్రాలకు సమాచారాన్ని కూడా పంపిందన్నారు. తెలంగాణ నీటి హక్కులపై ఇంత పెద్ద కుట్ర జరుగుతుంటే అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. "గోదావరి జలాలను అక్రమంగా తరలించేందుకు ఏపీ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తున్నారు. భారాస అధికారంలో ఉన్నన్ని రోజులూ వాటిని అడ్డుకున్నాం. గోదావరిలో 200 టీఎంసీలు తీసుకుపోయేందుకు

మిగతా 2 లో



## నేడు.. రేపు మోస్తరు వర్షాలు

### పలు జిల్లాల్లో కురిసిన వర్షం

హైదరాబాద్, అక్టోబర్ 17 :రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల పరిధిలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. మంగళ, బుధవారాల్లోనూ పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం, దక్షిణ కోస్తాంధ్ర నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు ఏర్పడిన ద్రోణి కారణంగా వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది. మరోవైపు శనివారం భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి తదితర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.

## ఇంటర్నెట్.. పిల్లల ప్రాథమిక హక్కు

### ఆన్‌లైన్ ముప్పు పేరుతో నిరాకరించలేం

- జ్ఞాన సముపార్జన, విద్యాభివృద్ధికి అత్యవసరం
- డిజిటల్ ప్రపంచానికి వారిని దూరం చేయడం తగదు
- స్పష్టం చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవడం పిల్లల ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. వారికి ఇంటర్నెట్ సేవలను దూరం చేయడం సరికాదని స్పష్టంచేసింది. 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయెన్స్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 15న విచారణ చేపట్టింది. నేటి డిజిటల్ యుగంలో విద్య, విజ్ఞాన సముపార్జనకు ఇంటర్నెట్ అత్యంత కీలక సాధనమని గుర్తుచేసింది. ఈ విషయంలో గతంలో ఇచ్చిన తీర్పులను ప్రస్తావించింది.



న్యూఢిల్లీ, అక్టోబరు 17 : నూతన ఆలోచనలు, సృజనాత్మక వ్యక్తీకరణకు, సమాచారం పొందడానికి ఇంటర్నెట్ అత్యవసరమని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఇంటర్నెట్‌ను పొందే, ఉపయోగించుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని వెల్లడించింది. అది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని చెప్పడానికి తమకు ఎలాంటి సంకోచం లేదని తెలియజేసింది. మన పిల్లలు

మిగతా 2 లో



3లో..

## అంబర్‌పేటలో కన్నులపండువగా బతుకమ్మ సంబరాలు!

- 72 అడుగుల భారీ బతుకమ్మతో సరికొత్త రికార్డు!
- అంబర్‌పేట్ బతుకమ్మకు ఘనమైన గుర్తింపు
- 'యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం.
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు. అంబర్‌పేట బతుకమ్మ వేడుకలకు విచ్చేసిన తెలంగాణ గవర్నర్ దంపతులు



## పట్నం పల్లెబాట..

2లో..



3లో..

## ఎంవీస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో విషాదం.

బతుకమ్మ వేడుకల్లో కూలిన లైటింగ్ వ్యవస్థ ఘటనలో ఇద్దరు విద్యార్థులు మృతి.. 20 మందికి పైగా తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం.. మరొకరు కోమాలోకి.. గాయపడిన పలువురు విద్యార్థులను కామినేని ఆసుపత్రికి తరలింపు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

స్పందన
తెలుగు దినపత్రిక



## పట్నం పల్లెబాట..

(మొదటిపేజీ తరువాయి)

ఆరాంఘర్, ఎల్బీనగర్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల నుంచి కూడా బస్సులు నడుస్తున్నాయి. స్పెషల్ బస్సుల్లోనూ మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నారు. హైదరాబాద్‌- విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామయ్యింది. దీంతో చౌటుప్పల్ వద్ద హైవే-65 పై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. భారీ ట్రాఫిక్ నేపథ్యంలో పోలీసులు వాహనాలను దారిమళ్లించారు. చౌటుప్పల్ ఆర్డీఓ ఆఫీస్ నుంచి మార్కండేయ నగర్, వలిగొండ, తాళ్లసింగారం, లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం పంతంగి మీదుగా వాహనాల మళ్లింపు చేపడుతున్నారు. దానికి తోడు చౌటుప్పల్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు నత్త నడకన సాగుతుండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ జరుగుతుందని వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## దుర్గాపూజ మండపంలో తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. కోల్‌కతా తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. దుర్గామాత మండపం తొక్కిసలాటలో 17 మంది మృతి చెందడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున పరిహారం ప్రకటించారు. కోల్‌కతా తొక్కిసలాట ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనపై బెంగాల్ సీఎం సువేందు అధికారితో మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో ఆదివారం బెంగాల్‌లో జరగాల్సిన అమిత్ షా పర్యటన వాయిదా పడింది. క్షతగాత్రులను పరామర్శించేందుకు ఆయన ఆసుపత్రికి వెళ్లనున్నారు.



## 315 మండలాల్లో కరువు

(మొదటిపేజీ తరువాయి)

పైపుల వ్యవస్థగా మార్చాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ విధానంతో సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల వరకు తగ్గుతుందని వెల్లడించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన మంత్రి తుమ్మల.. పలు అంశాలను వివరించారు. దుమ్ముగూడెం ఆనకట్టపై దాదాపు రూ.30 లక్షల వ్యయంతో మీటరు నుంచి మీటరున్నర ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేస్తే సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ఖమ్మం నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలకు నిధులు విడుదల చేయాలని కోరారు. కల్లూరిగూడెం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీతో పాటు వెలుగుమట్ల హౌసింగ్ మోడల్ కాలనీని ప్రారంభించేందుకు డిసెంబరు 9న ఖమ్మం రావాలని ఆహ్వానించారు. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ మంత్రి తుమ్మల ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌గా తోలెం కల్యాణి, వైస్ చైర్మన్‌గా కాకా రాములును నియమించారు.



## ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్‌లైన్లు మార్చాలి

### దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వకు చర్యలు తీసుకోవాలి

### సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల వినతి

**హైదరాబాద్, అక్టోబర్ 17:** ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు లైన్లను కవర్డ్ కండక్టర్లుగా మార్చేందుకు రాష్ట్రస్థాయిలో ఉమ్మడి విధానం రూపొందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. శనివారం తుమ్మల.. ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిసి.. పలు అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. "రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతులతో పాటు కొత్తగా సాగుచేయాలనుకునే వారికి విద్యుత్తు లైన్లు సమస్యగా మారాయి. చెట్లు ఎత్తుగా పెరిగిన తర్వాత కొమ్మలు విద్యుత్తు తీగలను తాకడం వల్ల ప్రమాదాలు తలెత్తుతున్నాయి. ఆయిల్‌పామ్ తోటల పరిధిలో 11 కేవీ బేర్ కండక్టర్ల స్థానంలో కవర్డ్ కండక్టర్లు ఏర్పాటుచేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుంది. సీతారామ ఎత్తిపోతలలో సాధ్యమైన చోట్ల పైపుల ద్వారా నీటిని పంపిణీ చేయడం వల్ల సుమారు 9,767 ఎకరాల భూమి సేకరించాల్సిన అవసరం ఉండదు. తద్వారా అందుకయ్యే వ్యయం సుమారు రూ.2,148 కోట్లు తగ్గుతుంది. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద మీటరు నుంచి మీటరున్నర ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటుచేస్తే సుమారు టీఎంసీ నీటిని నిల్వ చేయవచ్చు' అని తుమ్మల వినతిపత్రం ద్వారా వివరించారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

# మూడు దశల్లో భూముల రీ సర్వే

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి మాట్లాడుతూ..'రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలున్నాయి. హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేశాం. నక్షా పటాలు లేని వాటితో కలిపి మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే చేపడుతున్నాం. ఇప్పటికే 285 గ్రామాల్లో పూర్తయింది. నవంబరు నెలాఖరుకు ఈ ప్రక్రియను పూర్తి చేస్తాం. వేగంగా, పారదర్శకంగా సర్వే పూర్తి చేసేందుకు ఆధునిక యంత్రాలు, సాంకేతికతను వినియోగిస్తున్నాం. ఇప్పటికే 411 రోవర్ల సర్వే జరుగుతోంది. 400 కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ వివాదాలు లేని రాష్ట్ర నిర్మాణం కోసమే సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టాం. డీజీపీఎస్, రోవర్లు, జీఐఎస్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సర్వేలో వినియోగించి భూములకు కచ్చితమైన హద్దులు గుర్తిస్తాం. ఆ సమాచారాన్ని భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తాం. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం కొంగరలోని మొత్తం 665 ఎకరాల్లో రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశాం. త్వరలో భూధార్ పట్టాలు పంపిణీ చేస్తాం. నిబంధనలననుసరించి అధికారులు



రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలి. గ్రామాల్లో సర్వేకు ముందు పట్టాదారులకు విధిగా ముందస్తు నోటీసులివ్వాలి. భూముల హద్దులను నిర్ధారించుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. సర్వేకు ముందు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా చాటింపు వేయించాలి. ప్రభుత్వ భూములకు స్పష్టమైన మార్కింగ్ చేయాలి. సర్వే పూర్తయిన గ్రామాల్లో అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించాలి' అని మంత్రి ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు పాల్గొన్నారు.

# తెలంగాణపై భారీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

తొలుత పోలవరం-బనకచర్లను తెరమీదికి తీసుకొచ్చారు. దాన్ని అడ్డుకుంటే నల్లమలసాగర్‌గా పేరు మార్చారు. ఇప్పుడు కేంద్రాన్ని ఒప్పించి గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట బనకచర్లకు మార్గం సుగమం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. నేరుగా పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జునసాగర్, సోమశిల ద్వారా కావేరికి నీళ్లు తరలించే ప్లాన్ చేశారు. గోదావరి-కావేరి అనుసంధానానికి మేము వ్యతిరేకం కాదు. తెలంగాణ హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలపైనే మా అభ్యంతరం. సమ్మక్కసాగర్ నుంచి నాగార్జునసాగర్ మీదుగా తీసుకెళ్తే తెలంగాణ ప్రాంతానికి నీళ్లు వస్తాయి. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా నదుల అనుసంధానం జరపడానికి కేంద్రం గతంలోనే ఒప్పుకొంది. సరిహద్దు రాష్ట్రాలు కూడా అంగీకరించాయి. ఈ నదుల అనుసంధానం చేయాలనుకుంటే ముందుగా తెలంగాణకు రావాల్సిన నీటి వాటా 968 టీఎంసీలకు అనుమతివ్వాలి. తీసుకుపోయే నీళ్లలోనూ 50% ఇవ్వాలి. కానీ, ఏపీ ప్రభుత్వం ఇచ్చంపల్లి నుంచి కాకుండా పోలవరానికి మార్చాలంటోంది. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా వెళ్తే తెలంగాణలో 2,38,236 ఎకరాలకు నీళ్లు పారతాయి. కొత్త ప్రతిపాదనతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఏపీ సీఎం లేఖ రాసి పది రోజులవుతున్నా తెలంగాణ సీఎం ఎందుకు మౌనం వహిస్తున్నారు? రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కూడా ఎందుకు దీనిపై స్పందించడంలేదు? తెలంగాణ నీటి వనరులకు నష్టం వాటిల్లితే కేసీఆర్




నాయకత్వంలో మరో జలపోరాటానికి శ్రీకారం చుడతాం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగ నోటిఫికేషన్లో పోస్టుల సంఖ్యను 25 వేలకు పెంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పలువురు పోలీసు ఉద్యోగ అభ్యర్థులు, నిరుద్యోగ యువత శనివారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. "రాష్ట్రంలో 25 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగ యువతను వంచించడమే. తాజా కానిస్టేబుల్ నోటిఫికేషన్లో హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల అభ్యర్థులకు సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు ఒక్కటి కూడా కేటాయించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా పోలీసు పోస్టుల సంఖ్యను పెంచాలి" అని హరీశ్‌రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



## ఇంటర్నెట్.. పిల్లల ప్రాథమిక హక్కు

(మొదటిపేజీ తరువాయి)

వయస్సుతో సంబంధం లేకుండా అవే హక్కులను అనుభవిస్తారని వ్యాఖ్యానించింది. పిల్లలకు హక్కులను పూర్తిగా నిరాకరించడం అనేది అసంబద్ధం అని స్పష్టంచేసింది. ఆన్‌లైన్‌లో పిల్లలకు ఎదురయ్యే సైబర్ బెదిరింపులు, అశ్లీల కంటెంట్, ఇతర హానికరమైన అంశాలను సాకుగా చూపి ఇంటర్నెట్‌ను పూర్తిగా నిరాకరించడం ఏమాత్రం తగదని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. ఇంటర్నెట్‌కు దూరంగా ఉంచడం వల్ల పిల్లలు ఆధునిక విద్యా విధానాలకు, ప్రపంచస్థాయి సమాచారానికి దూరం అవుతారని పేర్కొంది. ఇంటర్నెట్ ద్వారా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి పటిష్టమైన నియంత్రణ వ్యవస్థలను తీసుకురావాలి తప్ప సాంకేతికతను వినియోగించుకునే హక్కును కాలరాయకూడదని సూచించింది. ముప్పు ఉందనే భయంతో జ్ఞానాన్ని దూరం చేయడం రాజ్యాంగ విరుద్ధమని వెల్లడించింది. కరోనా తదనంతర పరిస్థితుల్లో విద్యావ్యవస్థ ఆన్‌లైన్ వైపు మళ్లిన విషయాన్ని ధర్మాసనం గుర్తుచేసింది. ఆన్‌లైన్ తరగతులు, అసైన్‌మెంట్లు, ప్రాజెక్టుల కోసం విద్యార్థులు ఇంటర్నెట్‌పైనే ఆధారపడుతున్నారని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటర్నెట్ నిరాకరణ పిల్లల విద్యాభివృద్ధిని, వ్యక్తిగత ఎదుగుదలను అడ్డుకోవడమే అవుతుందని స్పష్టం చేసింది. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగా ఇంటర్నెట్ వినియోగం ప్రాథమిక హక్కు కిందికే వస్తుందని, ఇది చిన్నారులకూ సమానంగా వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో తెలియజేసింది. ఈ మేరకు 137 పేజీల ఉత్తర్వు జారీ చేసింది. డిజిటల్ సాధికారత సాధించే క్రమంలో చిన్నారుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యమని నొక్కిచెప్పింది.



# పర్యావరణ హితమే బతుకమ్మ సందేశం

### రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్‌శుక్లా

### కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**హైదరాబాద్, అక్టోబర్ 17 :** తెలంగాణ మహిళలు తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలు... ప్రజలకు పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సందేశాన్ని ఇస్తాయని గవర్నర్ శివప్రతాప్ శుక్లా గుర్తుచేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, ఇది మనందరి బాధ్యతన్నారు. శనివారం హైదరాబాద్‌లోని అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు.. తన సతీమణితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రకృతితో మమేకమయ్యే బతుకమ్మ ఉత్సవాలు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును పొందాయి. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంతోనూ ఈ వేడుకలకు అవినాభావ సంబంధం ఉంది. తీరొక్క పూలతో చేసే బతుకమ్మలు... ప్రకృతి తల్లి ప్రేమకు, తెలంగాణ సంస్కృతికి, మహిళాశక్తికి, వారి ఐక్యతకు ప్రతిరూపాలు" అని వివరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... "పేద, ధనిక తారతమ్యాలు లేకుండా అంతా ఒకచోట చేరి



నిర్వహించే పూల పండగే బతుకమ్మ. బతుకమ్మ పాటలతో అనాదిగా మహిళలంతా సామాజిక దురాచారాలను దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, భాజపా నేతలు గౌతంరావు, ప్రేంసింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో 72 అడుగుల ఎత్తుతో రూపొందించిన బతుకమ్మకు యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కింది. కిషన్‌రెడ్డి సతీమణి కావ్య, దేవి కలెక్టివ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ నీలిమ సంబంధిత ధ్రువపత్రాన్ని అందుకున్నారు.




## ఆన్‌లైన్ బెట్టింగ్ కేసు.. మూడు రాష్ట్రాల్లో ఈడీ సోదాలు

**హైదరాబాద్: ఆన్‌లైన్** బెట్టింగ్, సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠాల కార్యకలాపాలపై దర్యాప్తులో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈడీ) మూడు రాష్ట్రాల్లో నిర్వహించిన సోదాల్లో కీలక సమాచారం సేకరించింది. ముంబయి, పుణె, మెహసానా, సూరత్, హైదరాబాద్‌ల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. ఈ సందర్భంగా నిందితులకు సంబంధించిన నేరారోపణ పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర భౌతిక సాక్ష్యాలను ఈడీ స్వాధీనం చేసుకుంది. నిందితుల ఖాతాలను స్తంభింపజేయాలని ఆయా బ్యాంకులకు లేఖలు రాసింది. ఆల్‌ప్యానెల్ ఎక్స్ఛేంజ్, ఎంజీఎం 91 అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫాంలకు సంబంధించిన రెండు ప్రధాన నేరాల ఆధారంగా ఈడీ గతంలోనే ఈ దర్యాప్తు ప్రారంభించింది. ఈ ప్లాట్‌ఫాంల ద్వారా బాధితులను డబ్బు డిపాజిట్ చేసేలా ప్రేరేపించడంతోపాటు.. అలా సేకరించిన నిధులను పుణెకు చెందిన రామ్ యు.రామ్‌ధాని అనే వ్యాపారికి చెందిన కంపెనీ ఖాతాకు చేర్చినట్లు దర్యాప్తు క్రమంలో ఈడీ గుర్తించింది. ఎడ్సమ్ 'ఐపైసా' అనే అంతర్గత చెల్లింపుల మధ్యవర్తి వేదిక ద్వారా ఈ మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. దీనిద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్‌మోసాల నిర్వాహకులతోపాటు వారి ఏజెంట్ల తరఫున దాదాపు 200కుపైగా బినామీ సంస్థలను చేర్చుకున్నట్లు తేలింది. మోసాల సొమ్మును మ్యూల్‌ఖాతాల నెట్‌వర్క్ ద్వారా మళ్లించే విషయంలో దుబాయ్‌కు చెందిన వ్యక్తులు ఆదేశాలిస్తున్నట్లు వెల్లడైంది. ఈ సొమ్మును పలు పద్ధతుల్లో విదేశాలకు తరలించినట్లు గుర్తించింది. ఈ కేసులో ఈడీ ఇంతకుముందే పుణె, ముంబయి, బెంగళూరుల్లో పలుచోట్ల సోదాలు నిర్వహించి రామ్ యు.రామ్‌ధానిని అరెస్ట్ చేసింది. ప్రస్తుతం అతడు జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నాడు.

## ఎమ్మెల్సీ స్థానాల్లో భాజపా గెలవాలి: రామచందర్‌రావు

హైదరాబాద్: త్వరలో ఎన్నికలు జరగనున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునేందుకు భాజపా శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. గతంలో నల్గొండ-వరంగల్-ఖమ్మం, హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానాలను భాజపా గెలుచుకున్న చరిత్ర ఉందని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో గెలుచుకోవాలన్నారు. శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఓటింగ్ నమోదుపై సమావేశం ఏర్పాటు చేశారు. భాజపా శాసనమండలి పక్ష నేత ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్యతోపాటు మరికొందరు కీలక నేతలతో కలిసి రామచందర్‌రావు మాట్లాడారు. 'ఎమ్మెల్సీ అభ్యర్థులను అధిష్ఠానం త్వరలో నిర్ణయిస్తుంది. ఈ రెండు ఎమ్మెల్సీల స్థానాలను గెలిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం మరింత సులువవుతుందన్నారు.



ఎక్కువ మంది పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు.

# మరవెల్లిలో వీధి కుక్కల బెడద.. ప్రజలకు తప్పని భయం!

## రోడ్లపై గుంపులుగా సంచారం.. పిల్లలు, పశువులపై దాడులు

**వట్పల్లి, అక్టోబర్ 17 (స్పందన):**



వట్పల్లి మండలం మరవెల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గ్రామంలోని ప్రధాన రహదారులతో పాటు వీధులు, గల్లీల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా రోడ్లపైకి వచ్చే చిన్నారులను వెంబడిస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దసరా సెలవుల నేపథ్యంలో పిల్లలు బయటకు వెళ్లి ఆడుకోవాలన్నా భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా, వీధుల్లో తిరుగుతున్న కుక్కలు అటుగా వెళ్లే ప్రజలపైకి దూసుకొస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా మేకలు, గొర్రెలు, పశువులు మేత కోసం గ్రామం నుంచి బయటకు వెళ్తున్న సమయంలో వాటిపైకి ఎగబడుతూ కరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పశువులను బయటకు తీసుకెళ్లాలన్నా రైతులు, పశుపోషకులు భయపడుతున్నారు.

**పట్టించుకోని అధికార యంత్రాంగం?**

వీధి కుక్కల సమస్యపై గతంలో నిర్వహించిన మండలస్థాయి సమావేశాల్లో రెండుసార్లు ప్రస్తావించినప్పటికీ, ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల సమస్య ఉన్నప్పటికీ, వాటి నియంత్రణకు సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజల ప్రాణాలకు, చిన్నారుల భద్రతకు ముప్పు వాటిల్లిన తర్వాత స్పందించడం కంటే.. ముందుగానే చర్యలు తీసుకోవడం మంచిది అని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా మండల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించి వీధి కుక్కల బెడదను తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, పశువుల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వీధి కుక్కల నియంత్రణకు చట్టబద్ధమైన మరియు మానవీయమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎంవీస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో విషాదం..

హైదరాబాద్ : మహేశ్వరం నియోజకవర్గం లో ని నాదర్‌గుల్‌లోని ఎంవీస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాల వేళ ఘోర విషాదం చోటుచేసుకుంది. ఎంతో ఉత్సాహంగా, కోలాహలంగా జరుపుకోవాల్సిన పండుగ వేడుకలు విద్యార్థులపాలిట శాపంగా మారాయి. వేడుకల కోసం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ లైటింగ్, సౌండ్ సిస్టమ్స్ ఒక్కసారిగా కుప్పకూలడంతో పెను ప్రమాదం సంభవించింది. కళాశాలలో విద్యార్థులు ఎంతో ఆనందంగా బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న సమయంలో.. అకస్మాత్తుగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన భారీ లైటింగ్ స్ట్రక్చర్ మరియు సౌండ్ సిస్టమ్స్ ఒక్కసారిగా విద్యార్థులపై పడిపోయాయి. ఈ ఊహించని ప్రమాదంతో అక్కడున్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు తీశారు.దీంతో అక్కడ ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కాలేదు.?ఈ దుర్ఘటనలో ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా
?సుమారు 20 మంది వరకు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి.
?క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉండగా, మరో విద్యార్థి కోమాలోకి వెళ్లినట్లు వైద్యవర్గాలు వెల్లడించినట్లు తెలుస్తోంది.? గాయపడిన విద్యార్థులను కామినేని తో పాటు స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.



# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## - వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## - ఆలయ ప్రాంగణంలో ఐమాక్స్ లైట్లు ప్రారంభం

**జిన్నారం, అక్టోబర్ 17(స్పందన):**



జిన్నారం వనదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం జిన్నారం వనదుర్గ ఆలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు.శరన్నవరాత్రి ఉత్సవాలతో జిన్నారం వనదుర్గ ఆలయం భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమ్మవారి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభంతో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలగనుంది. పండుగల సమయంలో ఆలయాలకు వచ్చే భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ప్రాధాన్యమని పేర్కొన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవారి దర్శనంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్దన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాలార్‌జంగ్ మ్యూజియం ఆధునికీకరణకు ప్రాధాన్యం

**హైదరాబాద్,**

సాలార్‌జంగ్ మ్యూజియంను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, సందర్శకులకు మరింత మెరుగైన అనుభూతిని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మ్యూజియంలోని అరుదైన కళాఖండాలు, చారిత్రక సంపదను ఆధునిక ప్రదర్శన పద్ధతుల ద్వారా ప్రజలకు చేరువ చేయడంతోపాటు, విద్యార్థులు, యువతలో చరిత్ర, కళలు, సంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందించాలని పేర్కొన్నారు.శనివారం లోక్‌భవన్‌లో గవర్నర్ అధ్యక్షతన జరిగిన సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు సమావేశంలో మ్యూజియం అభివృద్ధి, సందర్శకుల సౌకర్యాల మెరుగుదల, విద్యా కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. మొత్తం 13 అజెండా అంశాలను పరిశీలించి, వాటికి సంబంధించిన ప్రతిపాదనలపై బోర్డు సభ్యులు ,అధికారులతో చర్చించారు.

**గ్యాలరీల ఆధునికీకరణకు ప్రణాళికలు చేపట్టాలి**

మ్యూజియం క్యురేటర్ (డిస్‌ప్లే) రితేష్ శర్మ సమర్పించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో గ్యాలరీల ఆధునికీకరణకు సంబంధించిన ప్రణాళికలను వివరించారు. కార్పెట్ గ్యాలరీ, ఆధునిక కళల గ్యాలరీ, భారతీయ సూక్ష్మ చిత్రాల గ్యాలరీ, బొమ్మలు--టాక్సిడెర్మీ గ్యాలరీ, ఫర్నిచర్ గ్యాలరీ, సంగీత గడియారం ప్రదర్శన ప్రాంతం, వస్త్రాల గ్యాలరీ, పిల్లల గ్యాలరీలను అభివృద్ధి చేయడం ఇందులో ఉన్నాయి. తాత్కాలిక ప్రదర్శనల కోసం ప్రత్యేక గ్యాలరీ, మెట్ల బావి అభివృద్ధి ప్రాజెక్టు, సందర్శకులకు మ్యూజియంపై సమగ్ర అవగాహన కల్పించే ఇంటరాక్టివ్ ఓరియంటేషన్ స్థలాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనలను వివరించారు.మ్యూజియం గుర్తింపును మరింత పెంచేందుకు బాహ్య, అంతర్గత సూచిక బోర్డులు, అగ్నిప్రమాద నివారణ--భద్రతా సూచికలు, దుకాణాలు, ఇతర సౌకర్యాల వద్ద సమాచార బోర్డుల ఏర్పాటు వంటి అంశాలను ప్రాధాన్య ప్రణాళికలో చేర్చారు. సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కేంద్రీకృత ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థ, మరుగుదొడ్ల అభివృద్ధి, భవనం పైకప్పుకు వాటర్‌ప్రూఫింగ్, కార్పెట్ల నిల్వ సదుపాయం, ప్రస్తుతం ఉన్న లిఫ్టుల మెరుగుదలతోపాటు అదనపు లిఫ్ట్ ఏర్పాటు ప్రతిపాదనలను వివరించారు. అతిథి గృహం పునరుద్ధరణ, మ్యూజియం మాస్టర్ ప్లాన్ రూపకల్పన, ప్రాజెక్టు నిర్వహణ, క్యురేటోరియల్ విభాగాల సమన్వయంపైనా దృష్టి సారించారు.

ఎడ్యుకేషన్ కార్యక్రమాలపై ప్రజెంటేషన్

మ్యూజియం క్యురేటర్ (ఎడ్యుకేషన్) జ్యోతి రాయ్ విద్యా కార్యక్రమాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యార్థులు, యువతకు చరిత్ర, కళలు, వారసత్వ సంపదపై అవగాహన కల్పించే కార్యక్రమాల వివరాలను సమర్పించారు. అనంతరం క్యురేటర్ (డిస్‌ప్లే) మ్యూజియం ఆధునికీకరణ, గ్యాలరీల పునరుద్ధరణ, ప్రదర్శన విధానాల మెరుగుదలకు సంబంధించిన ప్రణాళికలను వివరించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, మ్యూజియంలు కేవలం గత వైభవాన్ని ప్రదర్శించే ప్రదేశాలు మాత్రమే కాకుండా, భావితరాలకు చరిత్ర, కళలు, నాగరికతా వికాసాన్ని పరిచయం చేసే విజ్ఞాన కేంద్రాలని పేర్కొన్నారు. సందర్శకులకు కళాఖండాల విశిష్టతను సులభంగా అర్థమయ్యేలా వివరించే విధానాలను అవలంబించాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలు, యువతను ఆకర్షించే విద్యా కార్యక్రమాలు, ఇంటరాక్టివ్ ప్రదర్శనల ద్వారా మ్యూజియంను మరింత ప్రజాదరణ పొందేలా తీర్చిదిద్దాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల తోపాటు, మ్యూజియంలోని చారిత్రక సంపద పరిరక్షణకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిశోర్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ సూరజ్ కుమార్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసి ప్రత్యేక అధికారి జయేష్ రంజన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) వి.ఎం.వి. నవల్ కిషోర్, బోర్డు సభ్యులు ప్రొఫెసర్ వి. కిషన్ రావు, డాక్టర్ శ్రీపెరంబుదూర్ జైకిషన్, డాక్టర్ రాజి రెడ్డి సీలం, క్యురేటర్ , హెచ్ఓఓ డాక్టర్ ఆర్.బి. నాయక్, డిప్యూటీ క్యురేటర్ (కన్జర్వేషన్) కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి దర్శనం

## - కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు.. నేడు అన్నదాన కార్యక్రమం

**జిన్నారం, అక్టోబర్ 17,(స్పందన):**



జిన్నారం గ్రామంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. జిన్నారం ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమివ్వడంతో మండపం ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఏడవ రోజు ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు చేశారు. అమ్మవారికి పూజలు నిర్వహించి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. మహిళల భక్తిగీతాలు, భజనలతో మండపం ప్రాంగణం మార్మోగింది.యువజన సంఘం సభ్యులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహిస్తూ భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తున్నారు. రాత్రి వేళల్లో నిర్వహిస్తున్న భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. గ్రామ ప్రజలు, యువత ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ అమ్మవారి సేవలో తరించుతున్నారు.ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండపం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ, ప్రజల మధ్య ఐక్యతను చాటిచెప్పేలా శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

# అంబర్‌పేటలో కన్నులపండువగా బతుకమ్మ సంబరాలు!

**హైదరాబాద్.**



?తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను అంబర్‌పేటలో అట్టహాసంగా నిర్వహించారు.
?కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలుగా ఈ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, రికార్డు స్థాయిలో ఏకంగా 72 అడుగుల భారీ బతుకమ్మను పేర్చి నిర్వాహకులు సరికొత్త చరిత్ర సృష్టించారు.ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పిల్లాపాపలతో, మహిళలు, పెద్దలు అనే తేడా లేకుండా వేలాదిగా తరలివచ్చిన జనసందోహం.. బతుకమ్మ ఆటపాటలతో అంబర్‌పేట ప్రాంతాన్ని పులకింపజేశారు. రంగురంగుల పూల సువాసనలు, సాంస్కృతిక కోలాహలం మధ్య తెలంగాణ సంస్కృతి ఉట్టిపడింది.బతుకమ్మ వేడుకలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి గారి ప్రసంగంలోని ..తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ.. ప్రకృతితో మమేకమై.. ఆటపాటలతో సంబురాలు జరుపుకుంటున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి ఈ పండుగను మనం మాత్రమే నిర్వహించుకుంటున్నాం. గ్రామగ్రామాల్లో ఈ వేడుకలను కనుల పండువగా జరుపుకుంటున్నాం. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు.. మహిళలంతా కలిసి ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ. పూలను పేర్చి అందరూ కలిసి సామూహికంగా ఆడే సామాజిక పండుగే బతుకమ్మ. మిగతా పండుగలుగా కాకుండా ధనిక, పేద, కులాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఒక్క చోట చేరి బతుకమ్మ పండుగను ఆడుకుంటాం.

# ఈద్గా, ఆలయాల వివరాల సేకరణ

**జహీరాబాద్ అక్టోబర్ 17 (స్పందన)**





న్యాల్కల్ మండలం లోని మామిడిగి, హుస్సేల్లి, నిమ్జ్ పరిధిలోని ఈద్గాలు, ఆలయాలు తదితర నిర్మాణాల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం న్యాల్కల్ మండలం మామిడిగి గ్రామంలో ఆర్డీవో దేవుజా, ఇన్‌చార్జి ఎంఆర్‌వో మల్లికార్జున్, గ్రామ వీఆర్వో రాములు, నిమ్జ్ ఆర్ఐ నవీన్, సర్వేయర్ కోటేశ్వర్‌రావు తదితరులు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమ్జ్ పరిధిలోని ఈద్గాలు, ఆలయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన వివరాలను నమోదు చేసి నివేదిక రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు తాజుద్దీన్, సలీం అబ్దుల్ ఘని, ఫెరోజ్, పాశమియా, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ సెట్స్‌లోకి ఎన్టీఆర్.. 'డ్రాగన్'కు వేగం!

హైదరాబాద్, అక్టోబరు 16 :
మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త. భుజానికి గాయం కావడంతో శస్త్రచికిత్స చేయించుకుని కొంత కాలం విశ్రాంతి తీసుకున్న తారక్.. తిరిగి సినిమా చిత్రీకరణలో పాల్గొంటున్నట్లు సమాచారం. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' సెట్స్‌లోకి అక్టోబరు 15న అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. దీంతో సినిమా చిత్రీకరణ మళ్లీ వేగం పుంజుకోనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గాయం కారణంగా తాత్కాలిక విరామం 'డ్రాగన్' చిత్రీకరణ సమయంలో ఎన్టీఆర్ భుజానికి గాయం కావడంతో శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. వైద్యుల సూచన మేరకు కొంతకాలం విశ్రాంతి తీసుకోవడంతో ఆయన పాల్గొనాల్సిన సన్నివేశాల చిత్రీకరణకు విరామం ఏర్పడింది. అయితే సినిమా పనులు పూర్తిగా నిలిచి పోకుండా దర్శకుడు ప్రశాంత్ నీల్, చిత్ర బృందం ఎన్టీఆర్ లేని సన్నివేశాలను చిత్రీకరి స్తూ వచ్చారు. తాజాగా తారక్ తిరిగి సెట్స్‌లోకి రావడంతో మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



# తెలుగులో వరుస సినిమాలతో శ్రీనిధి శెట్టి!

హైదరాబాద్, అక్టోబరు 16 :
'కేజీఎఫ్' చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రీనిధి శెట్టి ఇప్పుడు తెలుగు చిత్రసీమపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కన్నడలో మంచి పేరు సంపాదించిన ఈ భామ.. నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్: ది థర్డ్ కేస్'తో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. తాజాగా జొన్నలగడ్డ సిద్ధు హీరోగా నటించిన 'తెలుసు కదా' చిత్రంతోనూ ప్రేక్షకులను పలకరించారు. వరుస సినిమాలతో టాలీవుడ్‌లో తన మార్కెట్‌ను పెంచుకునే దిశగా ఆమె అడుగులు వేస్తున్నారు. 'హిట్ 3'తో పెరిగిన గుర్తింపు శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన 'హిట్: ది థర్డ్ కేస్' క్రైమ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి నటనతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ఈ సినిమా తర్వాత ఆమెకు తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయనే అంచనాలు పెరిగాయి. చిత్రం వసూళ్లు రూ.300 కోట్లకు పైగా చేరాయనే ప్రచారం ఉన్నప్పటికీ, ఆ గణాంకాలను అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.





# హన్సిక ఫిట్‌నెస్ రహస్యం ఇదే!

హైదరాబాద్, అక్టోబరు 16 :
బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టి, ఆ తర్వాత దక్షిణాది చిత్రసీమలో కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్న నటి హన్సిక మోత్వానీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. 'షాకా లాకా బూమ్ బూమ్' సీరియల్‌తో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ ప్రేక్షకులను అలరించారు. ప్రస్తుతం 34 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా తన అందం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనుసరించే వ్యాయామ పద్ధతులు, ఆహారపు అలవాట్ల గురించి ఆమె పంచుకున్న విషయాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. పిలేట్స్‌తో శరీరానికి దృఢత్వం చాలామంది నటీమణులు కఠినమైన ఆహార నియమాలు పాటిస్తూ, గంటల తరబడి వ్యాయామాలు చేస్తుంటారని భావిస్తారు. అయితే తాను కఠినమైన ఆహార నియమాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వనని హన్సిక చెప్పినట్లు కథనాలు పేర్కొంటున్నాయి. తన దినచర్యలో పిలేట్స్ వ్యాయామాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని ఆమె వెల్లడించినట్లు సమాచారం. ఈ వ్యాయామాలు శరీర సౌలభ్యాన్ని పెంచడంతో పాటు కండరాల దృఢత్వానికి తోడ్పడతాయి. యోగా, ఈత, సైక్లింగ్ కూడా.. వ్యాయామశాలలో భారీ బరువులు ఎత్తడం కంటే తన శరీర బరువుతో చేసే వ్యాయామాలపై హన్సిక ఎక్కువ ఆసక్తి చూపుతారని తెలుస్తోంది. జాగింగ్‌తో పాటు ఈత, సైక్లింగ్, యోగా వంటి కార్యకలాపాలను కూడా తన దినచర్యలో భాగంగా చేసుకుంటారని కథనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా యోగా వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ఒత్తిడిని తగ్గించుకోవడానికి సహాయపడుతుందని ఆమె పేర్కొన్నట్లు సమాచారం. ఆహారంలోనూ తగిన జాగ్రత్తలు కఠినమైన ఆహార నియమాలు పాటించకపోయినా, తాను తీసుకునే ఆహారం విషయంలో హన్సిక జాగ్రత్తలు తీసుకుంటారని కథనాల్లో వెల్లడైంది. ఉదయం నిద్రలేవగానే నీళ్లు తాగి, ఆ తర్వాత చక్కెర కలపని గ్రీన్ టీ తీసుకుంటారని సమాచారం. అల్పాహారంలో బొప్పాయి పండు, గుడ్డులోని తెల్లసొనతో చేసిన ఆమ్లెట్, బహుళ ధాన్యాలతో తయారైన బ్రెడ్ తీసుకుంటారని పేర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనంలో ఉడికించిన కూరగాయలకు ప్రాధాన్యం ఇస్తారని కథనాలు చెబుతున్నాయి.



# మళ్లీ వాయిదా పడిన వెంకీ సినిమా!

హైదరాబాద్, అక్టోబరు 16 :
విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్ 47) సినిమా మరోసారి వాయిదా పడినట్లు సమాచారం. మొదట అక్టోబరు 9న విడుదల కావాల్సిన ఈ చిత్రం, సాంకేతిక పనులు పూర్తికాకపోవడంతో ప్రేక్షకుల ముందుకు రాలేకపోయింది. దీంతో ఈ క్రేజీ కాంబినేషన్ సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులు కొత్త విడుదల తేదీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాంకేతిక పనులే ఆలస్యానికి కారణమా? సినిమా చివరి దశలో కీలకమైన సాంకేతిక పనులు అనుకున్న సమయానికి పూర్తి కాకపోవడంతో విడుదలను వాయిదా వేయాల్సి వచ్చిందని నిర్మాత నాగవంశీ వెల్లడించినట్లు సమాచారం. ముఖ్యంగా తుది ఆడియో, దృశ్యాల సమ్మేళనానికి మరింత సమయం అవసరమైందని తెలుస్తోంది. సినిమాను హడావుడిగా విడుదల చేసి నాణ్యత విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్టోబరు 30న విడుదలయ్యేనా? తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని అక్టోబరు 30న విడుదల చేసే అవకాశాలున్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




# దర్శకుడికి ఖరీదైన బహుమతి ఇచ్చిన హర్ష!

హైదరాబాద్, అక్టోబరు 16 :
సినిమాలతో ప్రేక్షకులను నవ్వించే నటుడు 'వైవా' హర్ష చెముడు తన మంచి మనసుతోనూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' వెబ్ సిరీస్‌కు మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో దర్శకుడు బాబు డెగాలకు ప్రత్యేక బహుమతి ఇచ్చి ఆశ్చర్యపరిచారు. ప్రీ రిలీజ్ వేడుకలో బాబు కోరుకున్న కోరికను గుర్తుంచుకున్న హర్ష.. ఆయనకు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను బహుమతిగా అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దర్శకుడి కోరిక గుర్తుంచుకుని.. బాబు డెగాల దర్శకత్వం వహించిన 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సిరీస్‌లో హర్ష ప్రధాన పాత్రలో నటించారు. ఈ సిరీస్ ఈటీవీ విన్, నెట్‌ఫ్లిక్స్ వేదికలపై అందుబాటులో ఉంది. ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణతో చిత్రబృందం సంతోషంగా ఉంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో హర్ష తన దర్శకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ప్రీ రిలీజ్ వేడుకలో బాబు వ్యక్తం చేసిన కోరికను గుర్తుంచుకుని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను బహుమతిగా ఇవ్వడం అందరినీ ఆకట్టుకుంది. కుటుంబమంతా చూసే వినోదం 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సిరీస్ హాస్యంతో పాటు కుటుంబ ప్రేక్షకులు కలిసి చూసే వినోదాన్ని అందిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈటీవీ విన్, నెట్‌ఫ్లిక్స్‌లో లభిస్తున్న స్పందనతో యూనిట్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు బాబు డెగాల పనితీరుతో పాటు హర్ష చేసిన ఈ ప్రత్యేక బహుమతిపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. హర్ష మంచి మనసుపై ప్రశంసలు తెరపై నవ్వులు పంచే హర్ష.. నిజ జీవితంలోనూ తన సన్నిహితుల ఆనందానికి ప్రాధాన్యం ఇస్తారని ఈ సంఘటన మరోసారి చర్చకు తెచ్చింది. దర్శకుడి కోరికను గుర్తుంచుకుని దాన్ని నెరవేర్చడం అభిమానులను ఆకట్టుకుంటోంది. సిరీస్ విజయంతో పాటు హర్ష ఇచ్చిన బహుమతి కూడా ప్రస్తుతం వినోద రంగంలో హాట్ టాపిక్‌గా మారింది.

# పెరుగన్నం లేకపోతే అస్సలు కుదరదు

హైదరాబాద్, అక్టోబరు 16 :
టాలీవుడ్ నటి శ్రీలీల తన నటనతోనే కాకుండా, వ్యక్తిగత అభిరుచులతోనూ అభిమా నులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనకు వంట చేయడమంటే ఇష్టమని వెల్లడించారు. సాంబారు, కొబ్బరన్నం, కుర్మా కూర వంటి పలు రకాల వంటకా లను సులభంగా తయారు చేయగలనని చెప్పారు. అయితే ఎన్ని రకాల వంటలు చేసినా తన భోజనంలో పెరుగన్నం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే పెరుగన్నమంటే ఇష్టం వంటల గురించి మాట్లాడుతూ శ్రీలీల తనకు ఇష్టమైన ఆహారపు అలవాట్లను పంచుకున్నారు. సాంబారు, కొబ్బరన్నం, కుర్మా కూరతో పాటు ఎన్నో వంటకాలు చేయగలనని తెలిపారు. అయితే చిన్నప్పటి నుంచే పెరుగన్నం అంటే తనకు ఎంతో ఇష్టమని, ఎలాంటి ప్రత్యేక వంటకాలు ఉన్నా చివర్లో పెరుగన్నం ఉండాల్సిందేనని సరదాగా చెప్పారు. దీంతో శ్రీలీల ఆహారపు అభిరుచులపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. షూటింగులతో బిజీగా ఉన్నా.. ఇటీవల సినిమాల్లో ఎక్కువగా కనిపించడం లేదనే ప్రశ్నకు కూడా శ్రీలీల స్పందించారు.



Printed, Published, Owned by Md Nazeer Ahmed, Published from 5-8-124/231, Narayana Reddy colony, Sangareddy, Telangana 502001 Printed At Saketh Printers SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001,RNI NO TGTEL26/A6780